

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 9 | జూన్ | 2025 | పేజీలు : 20




# మురిపించి... ముఖం చాటేసి

ఉసూరుమనిపించిన రోహిణికార్తె

భగ్గుమంటున్న భానుడు

రుతు పవనాలు వచ్చినా జాడ లేని వాన

నైరుతి రాకతో పదిహేను రోజుల నుం చే విత్తన ప్రక్రియ

వర్షాల అనిశితితో రైతుల్లో ఆందోళన

మద్దతు ధర పెంపుతో పెరగనున్న సాగు విస్తీర్ణం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 8, మేజర్ న్యూస్, ముందస్తు రుతుపవనాల రాకతో సంబరపడిన రైతన్నకు నిరాశే మిగిలిం ది. వానాకాలం సీజన్ ఆరంభంలో రోహిణికార్తె ప్రవేశించిన తొలి రోజు నుంచి నాలుగైదు రోజుల పాటు కురిసిన తొలకరి వర్షాలకు రైతులు సంబుర పడ్డారు.. ముందుస్తు వర్షాలు రైతుల్లో ఆశలు రేకెత్తించాయి. విత్తనాలు వేసేందుకు చేనులను సిద్ధం చేసుకున్నారు. కొన్ని చోట్ల దుక్కులు దున్ని పత్తి విత్తనాలు సైతం వేశారు. అయితే కొద్ది రోజులకే కునుకు కినుకు వహిస్తోంది మిగతా 2లో..

## మృగశిర కార్తె సందడి చేపలకు భారీ డిమాండ్

ధరలు పెంచి అమ్మిన వ్యాపారులు

కిలో రూ. 250



2 లో



## కన్నీటి సంద్రమైన గోదావరి

3 లో

గల్లంతైన ఆరుగురి మృతదేహాలు లభ్యం

15 గంటలపాటు రెస్క్యూ టీం బృందాలు గోదావరి లో గాలింపు

తమ కుమారుల మృతదేహాలను చూసి గొల్లుమన్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు

రోదనలతో మిన్నంటిన గోదావరి పరిసరాలు... రెండు గ్రామాల్లోనూ విషాదం

ప్రమాద పరిస్థితిని సమీక్షించిన మంత్రి శ్రీధర్ బాబు

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

## శ్వేతార్కలో స్వాతి నక్షత్ర పూజలు



2 లో



మాగంటి గోపీనాథ్ గారి మరణ వార్త పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

## వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వెంకటాపురంనూగూరు జూన్ 8 సూర్య మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైద్రాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అకాల మరణం పట్ల ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల అధ్యక్షులు గంప రాంబాబు మండల పార్టీ తరపునమాగంటి గోపినాథ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని ఎంతో బాధాకరమని తెలియజేశారు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్ర శేఖరరావు కి అత్యంత సన్నిహితులు గా ఉంటూ మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారు.ప్రజలు మాగంటి అన్నా అంటే నేనున్నానంటూ అనునిత్యం ప్రజాసేవకే నిమగ్నమై పార్టీ బలోపేతం కొరకు ఆహర్నిశలు కష్టపడినటువంటి గోపీనాథ్ మరణ వార్త వినగానే హటావుటీనా కేటీఆర్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గోపినాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు

## గెస్ట్ లెక్చరర్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

### ఎడ్లపల్లి మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్

మల్హార్, జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఎడ్లపల్లి ఆదర్శ మోడల్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ లెక్చర్ గా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఖాళీల వివరాలు తెలిపారు. పిజిటి తెలుగు, పిజిటి ఇంగ్లీష్, పిజిటి కామర్స్, పిజిటి బోటనీ, పిజిటి పొలిటికల్ సైన్స్, పిజిటి హిందీ, పిజిటి తెలుగు, పిజిటి ఇంగ్లీష్, గల ఖాళీలను భర్తీ చేయుటకు ఎమ్మెస్సీ బీఈడీ, బీఎస్సీ బీఈడీ ఉత్తీర్ణులైన వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇంటర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనయని పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ పూర్ణచందర్ తెలిపారు.

# మురిపించి.... ముఖం చాటేసి

మొదటి పేజీ తరువాయి..

వారం రోజు ల నుండి భారీ వర్షాలు లేకపోవడంతో ఎండలు మండిపోవడంతో నిరాశ నెలకొంది. నైరుతి రుతుపవనాలు ముందస్తుగావస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసినప్పటికి ఈ నెలలో చిరు జల్లులకే పరిమితమవుతుండడం రైతులను కలవర పెడుతుంది. ఈ కార్తెలోనైనా వరణుడు కరుణిస్తారా అని ఆశతో ఎదురు చూస్తున్నారు.

### మృగశిర పైనే ఆశలు...

వానాకాలం పంటల సాగును మృగశిర కార్తె నుంచి రైతు లు ప్రారంభిస్తారు. ముందుస్తు నైరుతి రుతుపవనాలు రాకతో కొందరు రోహిణి కార్తె లోనే పత్తి , మొక్కజొన్న విత్తనాలు వేశారు. అయితే ఎండలు దంచి కొడుతుం డగా ఒక్క భారీ వర్షం పడలేదు. ఆదివారం నుంచి ప్రవేశిస్తున్న మృగశిర కార్తె లో సమృద్ధిగా వర్షాలు కురు స్తాయనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. వర్షాలు కురిసిన అనంతరమే విత్తనాలు వేయాలని వ్యవసా యాధికారులు సూచిస్తున్నారు.

### ముందస్తు వర్షాలతోఆశలు...

గత నెల మోస్తరు వర్షాలు కురియడంతో వాతావర ణం చల్లబడడంతో రైతలు పొలంబాట పట్టారు. గత ఖరీఫ్ యాసంగి పంటల మొదళ్ల ను ఏరి వేసి, దుక్కులు సిద్ధం చేసుకున్నారు. మిరుగు కార్తె నుంచి ఖరీఫ్ సాగు పనులు ముమ్మరం చేయడానికి సన్నద్ధమ య్యారు. అయితే ఈ నెలలో వాతావరణం ఒక్కసారిగా మారడడం తో ఉదయం ఎండలు మండిపోతుండగా సాయంత్రం మబ్బులు కమ్మినా వర్షాలు కురవక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### మద్దతు ధర పెంపుతో...

గతేడాదితో పోలిస్తే ఈ సారి పత్తి సాగు గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఈసారి పత్తికి మద్దతు ధర 8110ను ప్రకటించింది. ఇందులో మీడియం స్టేపుల్ కు 7710, లాంగ్ స్టేపుల్ కు రూ. 8110 ధరగా నిర్ణయించిన సంగతి తెల్సిందే. గతేడాదితో పోలిస్తే రూ. 580 అదనం . దీంతో రైతులు పత్తి వైపు మొగ్గు చూపు తున్నారు. మరో వైపు అనావృష్టి ఏర్పడే సందర్భంలో పరిస్థితులను తట్టుకునే విత్తన రకాలు పత్తిలో ఎక్కువగా అందుబాటులోకి రావడం వల్ల కూడా రైతులు ఈ పంట వైపు మొగ్గుచూపుతున్నారు. పత్తిని సాగు చేస్తే పెట్టుబడులు పోనూ ఎంతో కొంత మిగులుబాటు ఉంటుందనే భావన రైతుల్లో వ్యక్తం అవుతుంది.



## మృగశిర కార్తె సందడి చేపలకు భారీ డిమాండ్

### ధరలు పెంచి అమ్మిన వ్యాపారులు

### కిలో రూ. 250

గణపురం రూరల్ జూన్08 మేజర్ న్యూస్ సూర్య: గ్రామాల్లో మృగశిర కార్తె సందడి కనిపించింది.ఈ సందర్భంగా ఆదివారం ఆయా గ్రామాల్లో చేపల అమ్మకాలు జోరుగా సాగాయి. మృగశిర రోజు చేపలు తినడం ఆనవాయితీ కావడంతో జనం ఎగబడ్డారు వ్యాపారులు చేపలను ఎక్కువ మొత్తంలో తీసుకొచ్చి విక్రయించారు. గణపురం మండల కేంద్రంలోని చేపల మార్కెట్లో కొనుగోలుదారులతో కిటకిటలాడింది. చేపలను కొనుగోలు చేసేందుకు జనం ఈ మండలం నుంచే కాకుండా పక్క మండలాల నుంచి కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. వ్యాపారులు ఇదే అదునుగా భావించి చేపల ధరలు అమాంతం పెంచేశారు. చేపల రకాలను బట్టి ధరను రూ.250 నుంచి రూ. 400 వరకు పెంచి విక్రయించారు. అయినప్పటికీ మృగశిర రోజు చేపలు తినాలనే సెంటిమెంట్ తో ఎంత ధరైనా వెచ్చించి జనం కొనుగోలు చేశారు. పట్టణాల్లో లేని ధర గణపురంలో ఎక్కువ ధరలకు చేపలు విక్రయిస్తున్నారని ఎంతో పెద్ద గణప సముద్రం సరస్సు ఉన్నా ధరలు పెంచడం పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కనుల పండువగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

చెన్నారావు పేట, జూన్ 8, మేజర్ న్యూస్ సూర్య : శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనను కనుల పండువగా నిర్వహించారు.మండల పరిధిలోని అక్కల్ చెడలో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ట ను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య భక్తుల కోలహాలంగా నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, రాష్ట్ర నాయకులు శానబోయిన రాజకుమార్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టానంతరం పూర్ణ హుతి.కార్యక్రమాన్ని నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు నూనె నరసయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు, మండల అధ్యక్షులు పొన్నం రమేష్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నరేందర్, ముదిరాజ్ కుల పెద్ద ముత్యం యాకయ్య ముదిరాజ్, పెద్దమ్మల రాజేందర్, మగ్దూ పురం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు భువనగిరి స్వామి ముదిరాజ్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ ముదిరాజ్, తూటీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాడికారి శివాజీకి ఘన సన్మానం



పరకాల, జూన్ 08, మేజర్ న్యూస్, ఆరే సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి , పరకాల ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ , విత్తనాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నవత బ్రదర్ షాప్ యజమాని వాడికారి శివాజీని ఆరే సంక్షేమ పరకాల పట్టణ, మండల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పరకాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు ఎడ్డే రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి అడగాని జనార్ధన్ రావు, పట్టణ అధ్యక్షులు నాగుర్ల శ్రీనివాసరావు, దేవకారి ప్రకాశ్ రావు, కధం సతీష్, మటికే నాగేశ్వర్ రావు, లింగం పల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి




నల్లబెల్లి, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం ముచ్చింపుల తండా లో జరిగిన నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ తిరుపతి సోదరి ≂గుగులోత్ రజిత – మహేష్ వివాహానికి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి, మండల కార్యదర్శి భూర కృష్ణ, కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, వల్లే పార్వతలు, నాగిరెడ్డి రాజిరెడ్డి, తిమ్మాపురం శివ,ఊటుకూరి చిరంజీవి, ధర్మారం క్రాంతికుమార్,కొనుకటి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, అబ్బురబోయిన రాజు ,బానోత్ రమేష్ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు .

# కన్నీటి సంద్రమైన గోదావరి



మహదేవపూర్ జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య: గోదావరి కన్నీటిసంద్రమైంది. శనివారం గోదావరిలో గల్లంతైన యువకుల మృతదేహాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో గోదావరి పరిసరాలు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదనలతో మిన్నంటాయి. మృతదేహాలు లభ్యం కావడంతో రెండు గ్రామాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి శనివారం సాయంత్రం గోదావరిలోకి వెళ్లి గల్లంతయిన వారిలోఅంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు పట్టి మధుసూదన్ (18), పట్టి శివ మనోజ్ (15) తొగరి రక్షిత్ (13) కర్నాల సాగర్ (16), కొర్లకుంట గ్రామానికి చెందిన పండు (18), రాహుల్ (19) లు గోదావరిలో





మునిగి మృతి చెందారు. శనివారం రాత్రి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ రాత్రి కావడంతో మృతదేహాలు గోదావరిలో వెతకడం కష్టంగా మారింది. దీంతో సింగరేణి రెస్క్యూ టీం బృందాలను రంగంలోకి దింపారు. తెల్లవారుజాము నుండి యువకులు స్నానం చేసిన ప్రాంతాల్లో రెస్క్యూ బృందాలు ఆపరేషన్ ప్రారంభించాయి. రెస్టు బృందాలు ఎంతో శ్రమించి ఒక్కో మృతదేహాన్ని గోదావరి ఒడ్డుకు తరలించారు. తమ కుమారుల మృతదేహాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తుండడంతో వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. సుమారు 16 గంటల పాటు శ్రమించిన రెస్క్యూ బృందాలు మొత్తం ఆరు మృతదేహాలను ఒడ్డుకు చేర్చాయి. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మహదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాద పరిస్థితిని సమీక్షించిన మంత్రి శ్రీధర్ బాబు

గోదావరిలో మునిగి ఆరుగురు యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతదేహాలను కనుగొనేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట

గోదావరిలో స్నానానికి వెళ్లి మృత్తి వాతపడ్డ ఆరుగురు యువకుల కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



















గీసుగొండ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద ఉన్న గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉచిత విద్య..ఉత్తమ విద్య..ఉన్నత విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తుంది.2008లో స్థాపించిన ఈ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు.ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో,ఎఫ్ సెట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.







# ఉచిత విద్య.. ఉత్తమ విద్య కేరాఫ్

# గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల





## కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యాబోధన

## కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపల్ - చందా రమణాకర్

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపల్ చందా రమణాకర్ తెలిపారు. కళాశాలలో ఎంపీసీ ,బైపిసి,సిఇసి,హెచ్ఇసి,తెలుగు-ఇంగ్లీష్ మీడియంలో కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇంటర్ ఫలితాల్లో తమ కలశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు పొందారని,ఎఫ్ సెట్ లో ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగంలో ర్యాంకు లు సాధించినట్లు పేర్కొన్నారు.గత 17 సంవత్సరాల్లో ఎంతో మంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్లు తెలిపారు.అన్ని వసతులు ఉన్న తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.గత సంవత్సరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు యూనిఫామ్ అందించినట్లు తెలిపారు.విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడానికి ఎన్.ఎస్.ఎస్ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని,అన్ని రకాల మౌలిక వసతులు ఉన్న గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని, తల్లిదండ్రులు కార్పొరేట్ కళాశాలలో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని కోరారు.



- అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన
- ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు 100% స్కాలర్ షిప్స్
- కళాశాలలో అన్నిరకాల మౌలిక వసతులు
- సైన్స్ విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రయోగశాల
- సుదూర ప్రాంతాలను నుండి వచ్చే విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యం
- విద్యార్థుల్లో సేవాభావం పెంపొందుటకు ఎన్ఎస్ఎస్ పథకం
- వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు
- కళాశాల అభివృద్ధికోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- మానసిక ఉల్లాసం కోసం క్రీడలు
- కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు
- ఎఫ్ సెట్ లో గీసుగొండ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు



### ఎండి. ముజాహిద్ (విద్యార్థి) ఎంపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం



గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవుకున్నాని,అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.నూతన ల్యాబ్,లైబ్రరీ ఉం దని, అనుభవజ్ఞులైన అధ్యా పకులు ఉన్నారని తెలిపారు.ఇంటర్ సెకండ్ ఇయర్ లో సంవత్సరంలో 1000 మార్కులకు 945 మార్కులు తనకు వచ్చాయని పేర్కొన్నారు.

### విశాల్ భరద్వాజ్ (విద్యార్థి) ఎంపీసీ ఇంటర్ మొదటి సంవత్సరం

గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, ప్రైవేట్ కళాశాలకు ఏమాత్రం తీసిపోకుండా పాఠాలు బోధిస్తారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 442 మార్కులు వచ్చాయని విశాల్ పేర్కొన్నారు.



# రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణానికి
# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: రెడ్డి రైతు పరపతి సంఘ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో రెడ్డి రైతు పొదుపు సహాయ సహకార సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణాన్ని రెండు, మూడు అంతస్తులలో మహిళలకు, కుల సంఘానికి, రైతులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తున్నానని, త్వరలోనే మరో 10లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ధర్మసాగర్ రెడ్డిలకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా కుల సంఘంగా అందరూ ఒక్కటిగా నిలవాలని సూచించారు. 6నెలలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకోవాలని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్ల నిధులు తీసుకువచ్చానని, మార్చి 16న సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, దానికి మీ అందరి సహకారం ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, రెడ్డి కులస్తులు, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## శ్వేతార్కలో స్వాతి నక్షత్ర పూజలు

కాజీపేట జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట స్వయంభు శ్వేతార్క మూల గణపతి దేవాలయా దివ్యక్షేత్రంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ ప్రహ్లాద నరసింహస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ప్రహల్లాద నృసింహ స్వామి దేవాలయ ఇంచార్జ్ దేవులపల్లి సదానందం ఆధ్వర్యంలో అర్చకులు రోహిత్ ఉపాధ్యాయ, హరికృష్ణ స్వామి అభిషేక పూజ క్రతువుని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ, అరుణాదేవి, సుప్రజ, వెంకట సాయి తేజ, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయం చార్జి మాట్లాడుతూ ప్రతిస్వాతి నక్షత్రం రోజున దేవాలయంలో విశేష పూజలు అభిషేకాలు అన్నదానాలు ఉంటాయని ఆయన తెలిపారు. పూజ అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పేదల ఆపన్న హస్తం కామ్రేడ్ బీఆర్ భగవాన్ దాస్

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: పేదల అప్పన్న హస్తం కామ్రేడ్ బి ఆర్ భగవాన్ దాస్ అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ భగవాన్ దాస్ 95వ జయంతి సందర్భంగా ఆదివారం రోజున హన్మకొండ అశోక జంక్షన్ లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి కామ్రేడ్ బీఆర్ భగవాన్ దాస్ అని అన్నారు. కార్మికుల పక్షపాతి భగవాన్ దాస్ అన్ని కొనియాడారు. బడుగు,బలహీన వర్గాలకు, పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. బీఆర్ భగవాన్ దాస్ తో వారి ఆధ్వర్యంలో కలిసి పనిచేయడం గొప్ప అనుభవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. వామపక్ష భావజాలాన్ని ఆయన ఏనాడు వీడలేదని, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని తెలిపారు.



అసంఘటిత రంగంలోని ఆటో కార్మికులు, హోటల్ కార్మికుల జీవితాలను బాగు చేయడం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కొత్తూరు ప్రాంతంలో బుద్ధ భవన్ ను స్థాపించి విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేశారని, హనుమకొండ ప్రజల గుండెల్లో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, డివిజన్ అధ్యక్షులు చందర్, శ్రీనివాస్, నాయకులు నయీముద్దీన్, జానకి రాములు, శ్రీధర్, ఇస్మాయిల్, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు.

సూర్య





## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు

గోవిందరావుపేట, జూన్ 8 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా ప్రారంభమవుతున్నాయి. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్ర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన భూక్య విజయ, గొంది అక్షర, మల్యాల ఈశ్వరి, సూడి వెంకట్ రెడ్డి, తదితరుల ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, బీసీ సేల్ మండల అధ్యక్షులు కడబోయిన రవి, పస్ర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### నూతన ఎస్ఐ రాజేందర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి మే 8 (మేజర్ న్యూస్ సూర్య) : మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ ను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తామని ఎస్సై రాజేందర్ తెలిపారు ముఖ్యంగా యువత గ్రామాలలో చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు ఎస్సైని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి దేవస్థానం కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ కాజామీయ మందాటి సుదర్శన్ రెడ్డి ఉల్లెంగుల నరసయ్య మంద పూరి మహేందర్ యాకూబ్ కోటేశ్వరరావు కాంచనపల్లి వనజారాణి పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**

**పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 8వ వార్డులోని సీతారాంపురం,9వ వార్డు ,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి, ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు విడుదల వారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, జూన్ 8 , మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో చెన్నారావుపేట, అక్కలు చెడ పలు గ్రామాలలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. పేదింటి సంతకాల కాంగ్రెస్ ప్రజా ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. భారతదేశంలోని రూ 5 లక్షల తో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోను సదుపాయం కల్పించామని. ప్రభుత్వ సూచించిన నిబంధనలకు మేరకు ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మహిళ సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని అలాగే ఉచిత పుష్కరి పంపిణీ చేస్తున్నామని, ఉద్యమ తెలంగాణ సెంటిమెంట్ తో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు ప్రచారాలకు ప్రజలు మభ్య పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్నాం అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దాలు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని ఎవరిని తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండం రామ్ నంద్ , మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతుడి వీరారెడ్డి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్



యాదవ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకోబుగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి బండి హరీష్, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యాన్ని పెంచే జీవన ఎరువులు - జీవ తెగుళ్ల నిరోధకాలు

## మరిపెడ ఏవో వీరాసింగ్

మరిపెడ,జూన్ 03,మేజర్ న్యూస్(సూర్య):సాధారణంగా సాగు భూములు కంటికి కనిపించని బ్యాక్టీరియా,ఫంగై,ఆల్గే, నులిపురుగులు, వానపాములు వంటి జీవరాశికి ఆవాసం కల్పిస్తాయి.ఈ జీవరాశి భూములల్లో వచ్చే సేంద్రియ వ్యర్థాలను కుళ్లించి ఎరువుగా మారుస్తాయి.వ్యర్థాలు కుళ్లేటప్పుడు విడుదలయ్యే సేంద్రియ ఆమ్లాలు.. భూముల్లో మొక్కలకు అందుబాటుకాని పోషకాలను అందేట్లు చేస్తాయి అని మరిపెడ ఏవో వీరా సింగ్ ఓ ప్రకటనలు తెలిపారు.ఉదాహరణకు చౌడు భూముల్లో భాస్వరం,జింక్..ఆమ్ల భూముల్లో ప్రధాన పోషకాలతో పాటు కాల్షియం, మెగ్నీషియం మొక్కలకు అందుబాటు కావు.ఇలాంటి భూముల్లో మొక్కలకు పోషకాలు అందేట్లు సూక్ష్మజీవులు సాయపడతాయి. అంతేకాకుండా భూమిలోని సూక్ష్మజీవులు పంట మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలతో పాటు హార్మోనులు,ఎంజైములు కూడా అందేట్లు చేస్తాయి.ఈ రకంగా సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తాయి.భూమిద్వారా పంటలను ఆశించి నష్టపరిచే కొన్ని తెగుళ్లను కూడా భూమిలో పెరిగే కొన్ని బ్యాక్టీరియా,ఫంగైలు నివారించి పంటలకు ఆరోగ్యాన్నిస్తాయి.సాగులో నేడు రసాయన ఎరువులు,గుళికల పురుగు మందులు,కలుపు మందులను విచ్చలవిడిగా



వాడుతుండటంతో భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశించి నేలలు నిర్జీవంగా మారుతున్నాయి.ఈ పరిస్థితుల్లో భూములకు మేలు చేసే సూక్ష్మజీవులను శాస్త్రవేత్తలు గుర్తించి వాటిని ప్రయోగశాలలో వృద్ధి చేసి రైతులకు జీవన ఎరువులుగా మరియు జీవతెగుళ్ల నాశినులుగా అందిస్తున్నారు.జీవన ఎరువులు నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందించే జీవన ఎరువులు రైజోబియం, అజోస్పిరిల్లం, అజటో బ్యాక్టర్.భాస్వరం




అందుబాటులోకి తెచ్చే జీవన ఎరువులుపాస్ఫో బ్యాక్టీరియా(పి.యస్.బి), వామ్,పాస్ఫో ఫంగై,పొటాషియంను కరిగించే జీవన ఎరువులుజింకును కరిగించే జీవన ఎరువులు,మొక్కల పెరుగుదలను పెంచేవిధైజో బ్యాక్టీరియా, మిశ్రమ సూక్ష్మజీవుల సముదాయంజీవ తెగుళ్ల నిరోధకాలుభూముల ద్వారా సంక్రమించే తెగుళ్ల నివారణకుట్రైకోడెర్మా విరిడె / హర్జియానం ,సూడో మోనాస్ ఫ్లోరోసెన్స్, పెసిలోమైసెస్ లిలాసినస్.నులిపురుగుల నివారణ కుసూడో మోనాస్ ఫ్లోరిసెన్స్, ట్రైకోడెర్మా హర్జియానం, పాసియోమైసెస్ లైలాసినస్.జీవన ఎరువులు,తెగుళ్ల నిరోధకాల వినియోగంజీవ ఉత్పత్తులు పొడి మరియు ద్రవ రూపంలో అందుబాటులో ఉన్నాయి. జీవ ఉత్పత్తులను విడివిడిగా వాడటం కంటే కలిపి వాడటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.ఉద్యాన పంటల్లో ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయి.ఒక ఎకరా




భూమికి ఎంత అవసరం?అజటో బ్యాక్టర్ లేదా అజోస్పిరిల్లం :1 నుంచి 2 కిలోలుపాస్ఫోబ్యాక్టీరియా లేదా వామ్ : 1 నుంచి 2 కిలోలుజింకు కరిగించే జీవన ఎరువు 1 నుంచి 2 కిలోలు ట్రైకోడెర్మావిరిడె/హర్జియానం 1 నుంచి 2 కిలోలు సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ 1 నుంచి 2 కిలోలు అజటో బ్యాక్టర్ లేదా అజోస్పిరిల్లం జీవ ఉత్పత్తులను 200–250 కిలోల బాగా మగ్గిన పశువుల ఎరువు,10 కిలోల వేపపిండితో నీడలో బాగా కలపాలి.ఈ మిశ్రమంలో తగినంత తేమ ఉండే విధంగా నీటిని చల్లుకోవాలి. మిశ్రమంలో తేమ ఆరకుండా గోనె సంచితో కప్పాలి.4 నుంచి 5 రోజులకు ఒకసారి మిశ్రమాన్ని కలియతిప్పుతూ గాలి ప్రసరణ బాగుండేటట్లు చేయాలి.తగినంత తేమ ఉండేటట్లు నీరు స్ప్రే చేసుకోవాలి.ఈ రకంగా 15 నుంచి 20 రోజులు నీడలోనే ఉంచితే మిశ్రమంలో సూక్ష్మజీవులు బాగా వృద్ధి చెందుతాయి.ఇలా తయారైన మిశ్రమాన్ని 1 నుంచి 2 టన్నుల పశువుల ఎరువు లేదా కంపోస్టు ఎరువులో బాగా కలుపుకొని ఒక ఎకరా పొలంలో చల్లుకోవడం గానీ,పాదులపై పరుచుకోవడం గాని చేయాలి.దీని వలన భూమిలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెంది పంటకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. పంటలకు తెగుళ్లు రాకుండా కాపాడతాయి. జీవ ఉత్పత్తులను కొనేటప్పుడు జాగ్రత్తలురైతులు జీవన ఎరువులు, జీవ తెగుళ్ల నివారిణులను స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయాల కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా పొందడం మంచిది.లేకుంటే పేరున్న నమ్మకమైన సంస్థలు లేదా కంపెనీల నుంచి పొందవచ్చు. జవాబుదారీతనం కలిగి అందుబాటులో ఉండే సిబ్బంది కలిగిన కంపెనీలను ఎంచుకోవడం మంచిది అని ఆయన అన్నారు.

# విద్యారంగ సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం




### పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ,ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

### హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

హనుమకొండ, జూన్,08, మేజర్ న్యూస్ సూర్య: విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు ఆదివారం రామ్ నగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ గురుకులాలకు అలాగే ఎస్ ఎమ్ హెచ్ కాలేజీ హాస్టల్స్ కు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ చదువు కుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్లు తీసుకుందామంటే ప్రైవేటు కాలేజీ యజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే బకాయిలు రాకపోవడంతో విద్యార్థుల దగ్గర సొంత డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్, మరుగుదొడ్లు, తరగతి గదులలో ఫ్యాన్స్, లైట్స్, త్రాగునీరు, వంట గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని బ్రష్టు పట్టిస్తూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ కొమ్ము కాస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి అన్నారు. లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు . సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, మల్లేష్, రణదీప్, రూపేష్, అఖిల్, ప్రదీప్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్టేషన్ ఘనపూర్, జూన్08,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2000 01 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం 15 మంది ఉపాధ్యాయులు సహ పూర్వ విద్యార్థులు కలుసుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాలకు కలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి వారిని శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు విజయ్,ముఖ్య సభ్యులు మంతెన ఇంద్రాసేనారెడ్డి,మాజీ ఎంపిటిసి గుర్రం రాజు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నేషనల్ అవార్డు గ్రహీత డాక్టర్ రాజ్ మహమ్మద్,స్టేషన్ ఘనపూర్ బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడుమిసరుగండ్ల సంపత్ కుమార్ ,శివునిపల్లి బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్,ఉపాధ్యాయులు స్వర్ణలత, పురుషోత్తం, వాణి దేవి పూర్వవిద్యార్థులు రాజు, సత్యం, రంజిత్, రాజేష్, నరేష్, కమలాకర్, యాసిన్, రఘు, హరి, గోపి, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి



**జిల్లా లో కొనుగోలు కేంద్రాలు క్లోజ్**

**ఫలించిన సమీక్షలు, పర్యవేక్షణలు**

**జిల్లా లో సాఫిగా సాగిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ**

**హర్షం వ్యక్తం చేసిన రైతాంగం**

**భాగస్వామ్యం అయిన అధికారులకు అభినందనలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యంకొనుగోళ్ల ప్రక్రియ జిల్లాలో పూర్తి అయినట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. రాష్ట్రం లో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ దండ గా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పని చేసిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి, అలాగే జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆదేశాల మేరకు, రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ జారీ చేసిన సూచనల మేరకు జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రీయ సాఫిగా ముగిసిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు . గత ఏప్రిల్ 1వ తేదీ న జిల్లా ల్లో సన్న రకం కి 107, దొడ్డు రకం కి 193 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు మొత్తం 300 కేంద్రాల ద్వారా 1,64,211.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని తెలిపారు. 380 కోట్ల రూపాయలు రైతుల ఖాతా లో జమ అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు ముందస్తుగా ఏర్పాట్ల పైన తగిన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశామని పేర్కొన్నారు. వడ్లు తూర్పారా పట్టేందుకు 120 అధునాతన ఆటోమేటిక్ యంత్రాలను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.తగినన్ని గొనె సంచులు సరఫరా చేయడంతో పాటుధాన్యం రవాణా చేయుటకు సరిపడా లారీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, క్షేత స్థాయి పరిశీలన చేసినట్లు తెలిపారు. వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేశామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబందిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతీరోజు పర్యవేక్షణ లు , టెలీకాన్ఫెరెన్స్ , గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేశామని, మిల్లుల వద్ద దిగుమతులను రోజువారి పర్యవేక్షణ చేపించినట్లు తెలిపారు. గన్ని బ్యాగుల సరఫరా,ధాన్యం రవాణా , సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకున్నామన్నారు. ప్రతిరోజు కొన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి తగిన సూచనలు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ అమలు చేస్తూ రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ గతం లో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయిలో ఈ సీజన్ లో కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజను కొన్నామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మధ్య దళారులకు బలి కాకుండా ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కు పంట ను అమ్ముకున్నామని అటు రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు





## అప్పుల బాధతో వ్యవసాయ కూలీ ఆత్మహత్య

గీసుగొండ జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య): అప్పుల బాధతో వ్యవసాయ కూలీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రెడ్డిపాలెంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వరగాని సత్యం తండ్రి జగన్నాథం వయసు 40 సంవత్సరాలు,వ్యవసాయ కూలి పనులు చేస్తూవుంటాడు,రెండు సంవత్సరాల నుండి వేరే వారి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండగా పంటలు సరిగా పండలేదు.తన భార్యకు ఆస్తమ ఉన్నందున వైద్య ఖర్చులు,వారిద్దరి పిల్లలకు కాలేజీ ఫీజులకు మొత్తం ఆరు లక్షల రూపాయల అప్పు చేశారు.చేసిన అప్పు ఎలా తీర్చాలని వారి కుటుంబ సభ్యులకు చెప్పుకుంటూ బాధపడుతూ జూన్ 1వ తేదిన మధ్యాహ్నం మొగిలిచర్ల గ్రామ శివారులోని కెనాల్ కట్టమీద గుర్తు తెలియని గడ్డి మందు తాగి తన కొడుకు యశ్వంత్ తో చెప్పగా వెంటనే కుటుంబ సభ్యులు ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్ళి చికిత్స అందిస్తుండగా 7వ తేది అర్ధరాతి మరణించాడని మృతుడి భార్య వరగాని యాకాంబ్రం దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

## శ్రీ శివరామ క్షేత్రంలో ఎమ్మెల్యే రేవూరి పూజలు

### బొడ్డు చింతలపల్లిలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

గీసుగొండ 08 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయుల ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని బొడ్డు చింతలపల్లి గ్రామంలో శ్రీ శివరామ క్షేత్రంలో గత 3 రోజులుగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 3వ రోజు విగ్రహ,ధ్వజస్తంభ





ప్రతిష్టాపన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు, దాతల సహాయంతో ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు .ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట, జూన్ 8, మెజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్ – మాధవి దంపతుల కుమారులు. రత్వికురాం, ప్రణీత్ గౌడ్ ల నూతన జ్యోతి కట్టుట కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి, దీవించిన నర్సంపేట శాసన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆయనతోపాటు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకూబ్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తెతో వెంకటాపురంలో చేపలకు భలే డిమాండ్



వెంకటాపురం నూగూరు జూన్ 8 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మృగశిర కార్తెలో చేపలు తింటే మంచిదని పెద్దలు చెబుతుంటారు. దీంతో మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలో చేపల కొనుగోలు కోసం జనాలు పెద్దఎత్తున క్యూకట్టారు.మృగశిర కార్తె రోజు చేపల కూర తింటే శ్వాస సంబంధితమైన వ్యాధులు నియంత్రించడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నమ్మకం. ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఇవాళ చేపలు తినడం ఎంతో మంచిదని అంటారు. దీంతో చేపల మార్కెట్లో రద్దీ పెరిగింది. డిమాండ్ ఎక్కువ కావడంతో ఇవాళ చేపల ధరలను విపరీతంగా పెంచేశారు. చేపలు కిలో రూ.200 నుంచి 250 వరకు పెంచేశారు. మృగశిర కార్తె ప్రారంభంతో పాటు ఆదివారం కావడంతో చేపల ధరలతో పాటు చికెన్ ధరలకు కూడా రెక్కలొచ్చాయి.



# ఉపాధ్యాయ సంఘాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

## ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసిన సంఘాలకు కృతజ్ఞతలు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## పి ఆర్ టి యు టీఎస్ భవన తొలి అంతస్తు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

హనుమకొండ, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన హనుమకొండ, వరంగల్ జిల్లా పి ఆర్ టి యు టీఎస్ భవన మొదటి అంతస్తుని ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఉపాధ్యాయులు నన్ను ఎన్నికల్లో నిబద్ధతతో అండగా నిలిచారని ఈ వేదిక ద్వారా వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయ వర్గం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు . వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ భవనం ఉపాధ్యాయ సంఘ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో పి ఆర్ టి యు టిఎస్ కు సంబంధించిన ఏవైనా అవసరాలుంటే నా దృష్టికి తీసుకు వస్తే పూర్తి స్థాయిలో సహకరిస్తానని అన్నారు. ఇది బోధకుల సమిష్టి శక్తి, ఉపాధ్యాయుల ఐక్యతకి ప్రతీక అని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ





చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన చిరస్మరణీయ ఘట్టం అని కొనియాడారు. ఒక సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే, మన దేశ భవిష్యత్తు కట్టడంలో ఉపాధ్యాయులు ఒక నిర్దిష్టమైన పునాది వేశారన్నారు. సమాజానికి నిజమైన విలువలతో కూడిన పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదని అన్నారు. పిఆర్టియు టీఎస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధికి పాటు పడడంలో ముందుంటూ, ప్రభుత్వానికి మేలైన సలహాదారులుగా పనిచేస్తూ వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అధికారులు, పిఆర్టియు టీఎస్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు దక్కలేదు



## మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి

తాడ్వాయి జూన్ 8మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం కటాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి నిరుపేదలకు ఇవ్వకుండా ఐదు నుంచి పది ఎకరాల భూమి ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేయడం దారుణమని వెంటనే అర్హులను గుర్తించి ఇవ్వాలని టీ న్యూస్ పై అక్రమ కేసులు బనాయించడం పత్రిక రంగంలో ఎవరికైనా సమానమేనని ఇలాంటి దుర్మార్గ చర్యలకు పూనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాజీవ్ యువశక్తి ఎంపికలో కూడా అర్హులైన నిరుద్యోగులను ఎంపిక చేయాలని పార్టీ కార్యకర్తలను ఎంపిక చేయడం సరైన కాదాని అన్నారు. మేడారంలోని ఇసుక దందాను కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారని ఇక్కడ తాసిల్దారుగా గిరిబాబు, మంజుల వచ్చి కొద్ది రోజులకే బదిలీ చేయించడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కుతుందని అక్రమంగా సంపాదించుకోవడానికి ఓడికట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్రావు, న్యాశెట్టి రమేష్, మాజి సర్పంచ్ గౌరమ్మ, జాజ చంద్రం సయ్యద్ హుస్సేన్,రంగు సత్యం,శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### అండర్- 19 అంతర్ జిల్లాల

### క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 08 మేజర్ న్యూస్: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గ్రామీణ జిల్లాలోనీ క్రికెటర్లనీ వెలుగులోకి తీసుకు వచ్చేందుకు నిర్వహిస్తున్న 6 జిల్లాల అంతర్ జిల్లాల అండర్- 19 క్రికెట్ పోటీలను స్థానిక ఏం.ఎల్. ఎ గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం భూపాలపల్లి సింగరేణి క్రీడా మైదానంలో ప్రారంభించారు. భూపాలపల్లి, ములుగు జట్లమధ్య మ్యాచ్ జరిగే మ్యాచ్ ను బ్యాటింగ్ చేసి లాంఛనగా ప్రారంభించారు, కాగా సోమవారం నుండి హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాద్ జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొననున్నాయి.ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు గత 40 రోజుల నుండి జిల్లా కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన కోచ్ పరివేక్షణలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంప్ లో భాగంగా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో తర్ఫీదు పొందిన 100 మంది క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎన్నో నూతన పథకాలు ప్రవేశ పెడుతుంద ని, యువత దినచర్యలో ఏదో ఒక క్రీడనీ ఎంచుకుంటే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత దశాబ్దాల కాలం నుండీ రాష్టానికి ఎంతో మంది క్రికెట్ క్రీడాకారులు అందించిన ఘనత భూపాలపల్లికి ఉందని , కానీ గతంలో సరైన వనరులు, ప్రోత్సాహకాలు లేని కారణంగా క్రీడాకారులు జాతీయ స్థాయిలో అవకాశాలు తగ్గాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం, హెచ్ సి ఏ గ్రామీణ క్రీడాకారులకు పెద్ద పీట వేస్తుండటంతో ఈ అవకాశాన్ని భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు సద్వినియోగ పరుచుకోవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సిరిమల్లె శ్రీనివాస్, అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాజు కుమార్,తది తరులు పాల్గొన్నారు.



# మల్హార్ లో మృగశిర పులకరింత

### జోరుగా చెపల విక్రయాలు

### వ్యవసాయ పనుల్లో నిమగ్నం కానున్న రైతులు

మల్హార్, జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మృగశిర కార్తె ప్రారంభం కావడంతో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని జనం మృగశిర కార్తె సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్తె రోజున చాపలు తినడం అనవాతిగా వస్తుంది. దీంతో ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ముదిరాజ్, బెస్త కులస్థులు ఆయా చెరువులో పెద్ద ఎత్తున చేపలను పట్టి విక్రయాలు జరిపారు. చేపలు కొనేందుకు జనం ఉదయం నుండి క్యూ కట్టారు. మృగశిర కార్తె ముసలెద్దు సైతం రంకె వేస్తుందనే సామెత ఉంది. ముఖ్యంగా ఈ కార్తె నుండి తొలకరి జల్లులు సైతం కురిసే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు తమ వ్యవసాయ పనులను ప్రారంభించేందుకు సిద్ధం అవుతారు. మృగశిర కార్తె తో ముల్లోకాలు చల్లబడతాయనే విశ్వాసం ప్రజల్లో ఉండడంతో ఈ కార్తె రోజు నుండి వేసవి నుండి ఉపశమనం లభిస్తుందనే ప్రగాఢ విశ్వాసం తో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఈ మృగశిర కార్తె సంబరాలు పండుగ వాతావరణంల ఘనంగా జరుపుకున్నారు.

## దళితులకు మంత్రి పదవులు

## కేటాయించడంపై హర్షం

వర్ధన్నపేట జూన్ 08 (మేజర్ న్యూస్ సూర్య): దళితులకు మంత్రి పదవులు కేటాయించడం పట్ల దళిత నిరుద్యోగ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారముండ్ల యాకుబ్ అదివారం హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభం త్వం దళితుల పట్ల చిన్న చూపి మంత్రి పదవులు కేటాయించలేదని ప్రస్తూత ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దళితులైన భట్టి విక్రమార్క, దామెదర రాజనర్సింహ, మంద వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు నాలుగు మంత్రి పదవులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. డిఎన్ఎస్ఎస్ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక దిగుబడి కి వరి ని ముందుగా సాగు చేయాలి

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



నర్సంపేట, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: అధిక దిగుబడి కి వరినే ముందుగా సాగు చేయాలని వరంగల్ జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్ల, చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండాబీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ , స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్ధవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు.కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఖరీఫ్ సీజన్లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాశ్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న, డాక్టర్ వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డాక్టర్ దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గోపీనాథ్ మరణం పార్టీకి తీరని నష్టం




### గోపినాథ్ అకాల మరణం బాధాకరం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య: భారత రాష్ట్ర సమితి పార్టీ కుటుంబ సభ్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యుల మాగంటి గోపీనాథ్ అకాల మరణం ఎంతో దురదృష్టకరం, బాధాకరమని వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వారికి నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుష్పాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. గోపీనాథ్ మరణం పార్టీ కి తీరని నష్టమనిఅన్నారు. కేసీఆర్ ఒక సైనికున్ని కోల్పోయారని ఆవేదనను, బాధను వ్యక్తం చేశారు. గోపీనాథ్ మూడుసార్లు శాసనసభ్యులుగా జూబ్లీహిల్స్



నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో సేవ చేశారని, తనను నమ్ముకున్న పార్టీ శ్రేణులకు సైతం అండగా నిలిచారని అన్నారు. గోపీనాథ్ తో తాను సైతం గతంలో శాసనసభ్యులుగా పనిచేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, సీనియర్ నాయకులు జానకి రాములు, డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఖలీల్,చందర్, నాయకులు ఇమ్మడి రాజు, శ్రీధర్, ఇస్మాయిల్, సుధాకర్, రవి, ప్రశాంత్, రాకేష్ యాదవ్, వినీల్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ యువ నాయకుడు దుర్మరణం



గీసుగొండ జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కొత్తపల్లి రమణ(28.సం)రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి వరంగల్ నుండి మొగిలిచెర్లకు వస్తుండగా అతని బైక్ ఆగివున్న టాటా ఏసీ వాహనానికి బలంగా ఢీకొనడంతో తలకు బలమైన గాయా లయ్యాలయి. స్థానికులు వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. మృతుని కుటుంబాన్ని గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ పరమర్శించి ఓదార్చారు .మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.రమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పేదల సొంతింటి కలను నెరవేర్చుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి, జూన్ 08, మేజర్ న్యూస్ , పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇచ్చిన మాట మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుం దని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు ఆదివారం నల్ల బెల్లి మండలం కొడాయి పల్లె గ్రామాలలో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపన చేశారు . అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ లోని మంత్రి మంద వివేక్ నివాసం నందు నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య



వర్ధన్నపేట జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య :ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం లోని రంధన్ తండా, చంద్రు తండా, ఇల్లంద, కత్రీయాల, చెన్నారం, దివిటిపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాగంగా మంజూరు అయిన ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోయడం జరిగింది.ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య , మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం , జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి,బలహీన వర్గాల ఆశా జ్యోతి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలు తిరిగి ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గులు పోయడం జరిగింది ఈ కార్యక్రమములో బండారి సతీష్ గౌడ్, కునూర్ సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,మైనార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎండి అక్బర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లి రవీందర్,తీగల సునీత గౌడ్, తాటికాయల కుమారస్వామి,దొమ్మటి రాము గౌడ్,ఎలికట్టే చిన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోనపురంలో వైద్య శిభిరం



వర్ధన్నపేట జూన్ 08 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట మున్సిపలిటి పరిదిలోని 8వ డివిజన్ కోనపురంలో ఆదివారం బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహ ఆనుపత్రి వైద్య శిబిరం నిర్వహించారు. 110 మంది పేదల ప్రజలకు మహిళలకు పురుషులకు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలు స్త్రీల సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలి పారు. కోనపురంలో ఆరోగ్య క్యాంప్ నిర్వహనకు సహాకరించిన పిఆర్ సుబాష్కు, డా. అక్షిత, ఎండి పాషా, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ ప్రతినిధులు పి రాణి, అనురాధ, స్వాతి, చందన, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని 11 ఏళ్ల బాలిక మృతి



పెద్దవంగర, జూన్ 8, (సూర్య న్యూస్)టిప్పర్ ఢీకొని బాలిక మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఆదివారం మహబూబా జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్న వంగర గ్రామం భావోజీ తండా కు చెందిన జాటో సోమన్న కూతురు ఇందుమతి (11) అందాల ఉదయం 9:30 గంటల సమయంలో నేషనల్ హైవే పక్కకు ఉన్న గుడి వద్దకు సైకిల్ పై వెళుతున్న క్రమంలో ఐచర్ టిప్పర్ అతివేగంతో అజాగ్రత్తతో వచ్చి బాలికను ఢీకొట్టగా తలకు బలమైన గాయాలు బాలిక అక్కడికక్కడే మృతి చెందిందని కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం కేసు దర్యాప్తు చేసి, పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

## ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ నెంబర్ వన్

### - ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ రోల్ మోడల్

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



మరిపెడ,జూన్ 08,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వామని,బడుగు బలహీన వర్గాల చేయూత కోసం మహనీయుల గురించి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చేయూతనివ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్లో బోరా సరస్వతి లింగమూర్తి రేషన్ షాప్ నెంబర్ 21 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ అంటే ప్రజల పక్షపాతి అని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నాటినుంచి నేటి వరకు కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం అని,అన్ని వర్గాల ప్రజలు సమచితంగా లబ్ది పొందేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పేరు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.పేద ప్రజలు రేషన్ షాపుల్లో క్రమం తప్పకుండా తమ కోట బియ్యాన్ని తీసుకొని వెళ్లాలన్నారు.జనహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బలపరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్,కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య, విసారపు శ్రీపాల్ రెడ్డి, సోమయ్య,షేక్ యాకుబ్ పాషా,సయ్యద్ సర్వర్, అనంతగిరి రవి,పాషా,రేషన్ డీలర్లు అనంతగిరి శీను, అనంతగిరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో నూతన పార్థు హెయిర్ స్టైల్ సెలూన్ ప్రారంభం



మంగపేట, జూన్ 08, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని రాజుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్థు హెయిర్ స్టైల్ సెలూన్ షాప్ ఆదివారం ప్రారంభంకాగా ముఖ్య అతిథిగా శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడీశ నాగ రమేష్ హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో పార్థు హెయిర్ స్టైల్ సెలూన్ షాప్ నిర్వాహకులు ముక్కెర రమేష్, మురళి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాంటర్స్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




సర్టిఫికేట్లు ప్రధానం చేసిన కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి,సురేష్ జోషి



వరంగల్, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య, ఆదివారం కెఆర్ గార్డెన్ దగ్గర పాంటర్స్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని షోటోకాన్ రాష్ట్ర అధ్యక్షులు ఉరుకొండ చంద్రశేఖర్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ బసవరాజు కుమార్ ,సురేష్ జోషి లు హాజరై బెల్టులు సర్టిఫికెట్స్ అందజేశారు. 60 మంది క్రీడాకారులు పిఎస్ పి కళానిలయం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించారు. విద్యార్థులను ఉద్దేశించి కార్పొరేటర్లు మాట్లాడుతూ విద్యార్థి దశర నుంచే కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాస ఉంటుందని అందుకే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాంటర్స్ కరాటే క్లబ్ ఫౌండర్ ఎండి రియాజ్ పాషా, షోటోకాన్ రాష్ట్ర అధ్యక్షులు ఊరుకొండ చంద్రశేఖర్, తెలంగాణ పోలీస్ కరాటే కోచ్ పాయం సురేష్,షోటోకాన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా, సీనియర్ కరాటే మాస్టర్లు గణపాక రవి, తూముల పరమేష్, లతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...

## కాళేశ్వరం ఎస్ ఐ జి. తమాషా రెడ్డి.



కాళేశ్వరం జూన్ 08 (మేజర్ న్యూస్ సూర్య)ఈనెల 9నుండి 14 వరకు నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కాళేశ్వరం ఎస్ఐ జి. తమాషా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తమాషా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 9 సోమవారం నుండి 14వ తేదీ వరకు వివిధ కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్ జరుగుతుందని, ఈ సందర్భంగా కొట్లుకున్న కేసులు, చిన్న చిన్న దొంగతనాలు, భార్యాభర్తల గొడవలు కేసులు, రోడ్ యాక్సిడెంట్ కేసులు, పలు రకాల చీటింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టి కేసులు, గేమింగ్ ఆక్ట్ కేసులు , భూమికి సంబంధించిన కేసులు ఉన్నట్లయితే వాటిని ఈ లోక్ అదాలత్ లో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు హాజరు అయ్యి కాంప్రమైజ్ చేసుకోవాలని, కాంప్రమైజ్ విషయంలో కోర్టుకు వెళ్లేటప్పుడు మీ వెంట ఆధార్ కార్డు, పాస్ ఫోటోలు తీసుకొని వెళ్ళాలని తెలిపారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఐతెలిపారు. పూర్తి వివరాలకు కానిస్టేబుల్ వినోద్ సెల్ నెంబర్ 9398616148, ఎస్ఐ తమాషా రెడ్డి సెల్ నంబర్ 8712658115, నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించి పూర్తి సమాచారం పొందావని తెలిపారు.

# డిప్యూటీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు



మరిపెడ,జూన్ 08,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయకును ఆదివారం మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు లంబాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండె చప్పుడు అయినా రామచంద్రనాయక్ను కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఎస్టీ సామాజిక వర్గం నుంచి రాష్ట్రంలో సముచిత ప్రాధాన్యత కల్పించడంపై సర్వత్ర హర్షత్ రేఖాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి, మరింత ప్రజాసేవ అందించే భాగ్యం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అధిష్టానం తనపై ఎలాంటి బాధ్యత ఉంచిన శిరసావహిస్తానని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని,తాను ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను సత్కరించిన వారిలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి, గౌరవ సలహాదారు షేక్ సత్తార్ పాషా,పసునూటి వేణుగోపాల్,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్, ఆర్గనైజేషన్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య, ప్రెస్ క్లబ్ సభ్యులు అక్తర్ పాషా, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,నాయకులు పెల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మృగశిరకార్తెతోచేపలకోసం బారులుతీరిన ప్రజలు



నెల్లికుదురుజూన్ 8 మేజర్ న్యూస్(సూర్య) చేపలలో పౌష్టిక విలువలు పుష్కలంగా ఉండడం వలనఅధికంగా తినడానికి ప్రజలుమొగ్గు చూపుతున్నారు.ఇది ఇలా ఉండగా మృగశిర రోజు ఉపసం ఆస్తమావాళ్లు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు,రోగ నిరోధక శక్తి పెంపోందించుకోవడం కోసం చేప మందుఉండనే ఉన్నది.ఆదివారంమండల కేంద్రంలో చేపలు విక్రయిస్తున్న వారి వద్దచేపలు కోసంప్రజలు బారులు తీరారు.ఏది ఏమైనప్పటికిచేపల వల్లఅనేక ప్రయోజనాలు ఉండడంతోప్రజలుచేపలు తినడంలో ఎక్కువ మక్కువ చూపుతున్నారనేది వాస్తవం.

## కట్ట మల్లన్న ఆలయంలో చోరీ

గీసుగొండ జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య)కట్ట మల్లన్న ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు.ఈ ఘటన గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొర్రెకుంట కట్ట మల్లన్న ఆలయంలో 8వ తేదీన ఉదయం ఐదున్నర గంటల సమయంలో స్వీపర్ సూరయ్య గుడి శుభ్రం చేయడానికి వెళ్ళగా గుడి తాళాలు పగలగొట్టి ఉన్నాయని,గుడి పూజారైన కట్టయ్యకు తెలుపగా,పూజారి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు సమాచారం ఇచ్చారు. ఈఓ అద్దంకి నాగేశ్వరావు గుడి లోపలికి వెళ్లి పరిశీలించగా గర్భగుడిలో ఉన్న 2 హుండీలు పగలగొట్టి ఉన్నాయని, అందులో సుమారు 3వేల రూపాయల కానుకలు ఉంటాయని,గుర్తు తెలియని వ్యక్తులు రెండు హుండీలను పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను తీసుకువెళ్లినట్లు గీసుకొండ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్ తెలిపారు.

## అంగన్వాడి టీచర్ పై అసభ్యకరంగా మాట్లాడిన అధికార పార్టీ నేత.

### కఠినంగా శిక్షించాలని సిఐటియు సంఘాలు, ప్రజా సంఘాల డిమాండ్.

తాడ్వాయి జూన్ 08మేజర్ న్యూస్ సూర్య మండలంలోని ఒ అంగన్వాడి సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ ను అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నేత  అంగన్వాడి  భవనం దారి సరిగా లేకపోవడంతో, ఈ సమస్యపై ఆమె ఫోన్ చేసింది. ఆ సమయంలో ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తరువాత అంగన్వాడి టీచర్ కు ఫోన్ చేశాడు. మీరు అంగన్వాడి టీచర్లు నా మనసులో పడ్డారు, “మిమ్ములను తొక్కుతే, లేవద్దు, అని అసభ్యకరంగా మాట్లాడాడు.ఆమె దీంతో మనోవేదనకు గురై సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకులకు, ప్రజా సంఘాలకు ఆమె ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆమె బాధను విన్నవించింది. నాకు న్యాయం చేయాలని, ఇదివరకు ఒకసారి కూడా ఇలానే అసభ్యకరంగా మాట్లాడడని ఆమె బాధపడింది. గ్రామపంచాయతీ వద్దకు వచ్చిన మాజీ సర్పంచులు, సిఐటియు నాయకులు, వివిధ ప్రజా సంఘాల కుల సంఘాల యూత్ నాయకులకు కాంగ్రెస్ నాయకునికి ఫోన్ చేశారు. మీరు ఏం మాట్లాడారు ఒక అంగన్వాడీ టీచర్ తో ఇలా అసభ్యకరంగా మాట్లాడవచ్చా గ్రామపంచాయతీలో సమస్య పరిష్కరించుకుందాం అని ఫోన్ చేశారు. కానీ ఆయన ముఖం చాటేశాడు. గ్రామ పంచాయతీలోని గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుందామని హామీ తీసుకున్నారు. అంగన్వాడి టీచర్ నాకు న్యాయం చేయాలని ఒక అంగన్వాడీ టీచర్ అయిన,ఒక దళిత మహిళ అని నన్ను అవమాన పరుచుతూ, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నాడు మాకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. న్యాయం జరగకపోతే సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో  ఈ సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు.

# అంగరంగ వైభవంగా మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన









### మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవ వేడుకలు.... మహా అన్నదానం నిర్వహించిన మంగి రవి,విజయ దంపతులు......

నెల్లికూదురు జూన్ 8 మేజర్ న్యూస్(సూర్య)  గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా మార్కండేయ స్వామిదేవాలయంలోవిశేషమైన పూజలు చేస్తూస్వామివారి ప్రతిష్టాపనకుఅన్ని సిద్ధం చేశామని పద్మశాలి సంఘ గ్రామ అధ్యక్షులు అనబత్తులవెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండలములోని మదనతుర్తి గ్రామంలో పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరసహిత మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించి,మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగి రవి విజయ దంపతులునిర్వహించారు.

అనంతరం వేద పండితులుమణికొండ విజయ్ శర్మ మాట్లాడుతూ గత మూడు రోజులుగాపూజలు నిర్వహిస్తూమొదటిరోజు హెూమాలు కాల్చి,రెండవ రోజుజల బిందెలతో స్వామివారినివీధి వీధి ఊరేగించి,మూడవరోజు విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందని అన్నారు.స్వామి వారి విగ్రహాన్నికొప్పు వెంకన్న జ్ఞాపకార్ధంగా వారి కుమారుడుకొప్పు కరుణాకర్ బహుకరించారని అన్నారు.స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనకు వచ్చిన సుమారు 1000మందికీ మహా అన్నదానం రవి,విజయ దంపతులునిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోపద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శికొప్పు జనార్ధన్,మండల యువ నాయకులు కొప్పు శ్రీను,సంఘ సభ్యులు పాము వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ టౌన్ జూన్ 08. (సూర్య):-జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇటికలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల లో 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తమ జ్ఞాపకాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల జీవితంలో తమ మధురానుభూతులను అందరితో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూల వర్షం తో స్వాగత పలుకుతూ ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ అనుభవాలను పంచుకున్న ఉపాధ్యాయులు ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణీయం.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అలాగే తమాతోటి విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన తాము అండగా ఉంటాము అని అన్నారు, పిలువగానే వచ్చిన ఉపాధ్యాయులకు తన్యవాదాలు తెలుపుకుంటూ, ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరింది...

## చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లిశ్రీధరరావు



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్)జూన్08,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పంపిణీ కార్యక్రమంలో భాగంగాఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్వహించుకున్న భూమి పూజ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు ముఖ్య అతిధిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.ఆయన నాయకత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు శ్రీధరరావుతో పాటులబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు నాయక్, చిల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దారా రాజు, గుట్ట డైరెక్టర్ ఎనగందుల రత్నాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం వెంకటేశ్వర్లు, ఎనగందుల నరసింహారెడ్డి, గుర్రపు రమ,ఇస్రం యేసు, కన్నెబోయిన రజిత, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుఇస్రం కృష్ణ, జీడి ఆనందం, మర్రి దుర్గ ప్రసాద్, అశోక్ పాల్ , ఇస్రం శీను ,గుర్రపు శీను, గుర్రపు రమేష్, రఘుపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ తరుణ్,మల్లేష్ యూత్ అధ్యక్షుడు జగదీష్, అనుఫ్ మేఘన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆశీర్వదించిన

## రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్..



టేకుమట్ల జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి (కొత్తపల్లి)వాస్తవ్యులు దాసారపు రాజు– సంధ్యారాణి దంపతుల కుమారుడు ఎబినేజర్ ప్రథమ పుట్టినరోజు సందర్భంగా వారి గ్రామానికి వెళ్ళి ఆ కుమారుని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్( ఐతు) . అనంతరం ఆయన మాట్లాడుతూ దాసారపు రాజ సంధ్యారాణిల కుమారుడు ఎబినేజర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గర్మిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దాసారపు కుమార్, కార్యదర్శి దొంతుల రమేష్, దాసారపు సమ్మయ్య,క్రిష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



## పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 08, మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.లబ్ధిదారులకు విడతలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి ,ఎ ఐసీ సి మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, పిఎసి ఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ బూర రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ గడ్డి కుమార్ స్వామి, మండల కిసాన్ సెల్ రేవూరి జయపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, అల్వాల రవీందర్, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ముద్దం సాంబయ్య, మోరే బాలకృష్ణ, తొగరు దేవేందర్, గురజాల అరవింద్ మొదలగు తదితరులు పాల్గొన్నారు

# ఒకే దేశం,ఒకే ఎన్నిక బీజేపీతోనే సాధ్యం.







## -జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 8.దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనే మార్పు సాధ్యమవుతుందని జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్ అన్నారు.ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక కూడా మోదీతోనే సాధ్యమని ఉద్ఘాటించారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇంకా బ్రిటిష్ విధానాల్ని అవలంబిస్తున్నామని మోదీ తరచూ చెబుతుంటారు.ఈ క్రమంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'కు సంబంధించి ప్రజల్లో చైతన్యం నింపాలని,ఇదో ప్రజా ఉద్యమంలా మారాలని మోదీ చెబుతుంటారు.దేశంలో లోక్ సభ ఎన్నికలప్పుడు, మళ్లీ వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు మంత్రులు, నేతలు అక్కడకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల ప్రజల కోసం సమయం కేటాయించలేం. ఉపాధ్యాయులు కూడా ఎన్నికలు వచ్చినప్పుడల్లా మూడు నెలలపాటు శిక్షణ తీసుకుంటూ అదే పనిలో ఉంటున్నారు.దీనివల్ల ఎన్నో పనిగంటలు వృథా అవుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలుంటాయి.మోదీ జీఎస్టీ తీసుకొచ్చారు.ఆర్టికల్ 370 రద్దు చేశారు.మోదీ హయాంలోనే త్రిపుల్ తలాక్ విధానం రద్దయింది.రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలులో ప్రతిపక్షాలు ఎంత రాద్ధాంతం చేశాయో అందరికీ తెలిసిందే.ఇప్పుడు ఆపరేషన్ సిందూర్లో వాటి విలువేంటో తెలుస్తోంది.భవిష్యత్తు తరాలకు మంచి చేయాలనేదే ఆయన లక్ష్యం. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' కూడా భవిష్యత్తు భారతం కోసమే. అందుకే మేధావులు అన్నివర్గాల వారు ఆలోచించాలని అని పేర్కొన్నారు.వన్నం రామారావు మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అమల్లోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,ఉపాధ్యక్షులు,బొల్లి రామ్మూర్తి,జర్రీపోతుల శ్రీనివాస్,కురియాల చంద్రయ్య,దాసరి క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు వన్నం రామారావు,అడపు జై ప్రసాద్,డేరంగుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ మోకాళ్ళ విష్వేశ్వరరావు,మేడే ఉపేంద్ర,నద్దునూరి మంగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య):అటవీ ప్రాంతంలోని సహజ వనరులను దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై యుద్ధం చేస్తుందని కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు తెలిపారు. ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్రెగుట్టపై 30వేల మంది సైనికులు మోహరించి మావోయిస్టులపై యుద్ధం చేయడంతో ఆదివాసి ప్రాంతంలో అలజడి మొదలైందన్నారు. అమాయక ఆదివాసీ ప్రజలను మావోయిస్టుల పేరుతో కాల్చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీలపై దాడులు చేయటం దారుణమన్నారు. కేంద్రం తీసుకున్నటువంటి చర్యలు సమాజానికి గొడ్డలి పెట్టన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణంతో సామాన్య ప్రజలు నిత్యవసర వస్తువులు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అటవీ ప్రాంతాల నుంచి ఆదివాసీలను తరిమికొట్టాలని కుట్ర జరుగుతుందన్నారు. దీనిపై సమగ్రత దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న అంతర్యుద్ధం ప్రజలకు ముప్పన్నారు. ఇటువంటి చర్యలు మానవ హక్కుల ఉల్లంఘన అవుతుందన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కాగార్ ను నిలిపివేయకపోతే భాజపా చర్యలను ఎండగడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విధ్వంసకరంగా సాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. భారతదేశంలోనే ఏజెన్సీ ప్రాంతాల్లో విస్తారమైన ఖనిత సంపద, జలవనరులు, ప్రకృతి వనరులు ఉన్నాయని వాటన్నింటిని కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. అటవీ ప్రాంతంలోని ఆదివాసి ప్రజలను వెళ్ళగొట్టడానికిని నిశ్చయించుకున్న కేంద్రం.. మావోయిస్టును సాకుగా చూపి ఆపరేషన్ కగార్ ను మొదలుపెట్టిందని విమర్శించారు.

## పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి...



స్టేషన్ ఘనపూర్,జూన్08,మేజర్న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంసముద్రాల గ్రామానికి 29 ఇండ్లు మంజూరు కాగా వాటికి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆదివారం ముగ్గు పోసి భూమిపూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అందులో బాగంగా నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి లబ్దిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలితజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ చల్లా సత్తి రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇనుగాల లలితాదేవి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ గుండె విమల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీసభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మంజూరైన ఆనందం ఆవిరై అయిపోతుంది



### అత్యవసర పనులకు వెళ్లాలంటే గ్రామస్తులకు కష్టాలు
### టెండర్ పూర్తయిన అసంపూర్తిగానే రోడ్డు పనులు
### ద్విచక్ర వాహనం సైతం వెళ్లలేని దుస్థితి
### మంత్రి సీతక్క దృష్టి సారించాలని ఇన్చైన్ చేరుపల్లి గ్రామస్తుల వేడుకోలు

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 8 (మేజర్ న్యూస్) ఏళ్ల తరబడి రవాణా కోసం ఎదురుచూసిన గ్రామస్తులకు మంత్రి సీతక్క సహకారంతో రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు నిర్వహించారు. అయితే రోడ్డు మంజూరు అయిందని గ్రామస్తులు పడ్డ ఆనందం రోజురోజుకు ఆవిరైపోతుంది. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఇన్చేనుచేరుపల్లి గ్రామానికి గత కొన్ని సంవత్సరాలుగా రహదారి సరిగ్గా లేదు. గతంలో ఎప్పుడో వేసిన బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామస్తులు జిల్లా కేంద్రానికి చేరుకోవాలన్న, అత్యవసర పనుల కోసం ఆసుపత్రికి వెళ్లాలన్న ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఈ క్రమంలో మంత్రి సీతక్క దృష్టి సారించి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకి కృషి చేశారు. గ్రామీణ రహదారుల నిర్వహణ గ్రాంట్ కింద గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రెండు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అయితే రోడ్డు నిర్మాణం ప్రారంభంలో గుత్తేదారు చూపిన శ్రద్ధ క్రమంగా తగ్గిపోవడంతో రోడ్డు మొత్తం కంకర వేసి వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు, ఆటోలు, ట్రాక్టర్లు ఏ వాహనం పైన వెళ్లాలన్న గ్రామస్తులకు కన్నీళ్లు కారుతున్నాయి. అత్యవసర వైద్య సేవలకు సైతం అంబులెన్స్ రావాలన్న ఇబ్బందులు తలిస్తే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఆనందం కొద్ది రోజులకే ఆవిరి అయిపోయింది. ఇకనైనా మంత్రి సీతక్క ప్రత్యేకంగా దృష్టి సారించి రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా దృష్టి సారించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

**మరో నెల రోజుల్లో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి**
**పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి**

గ్రామీణ రహదారులు నిర్వహణలో భాగంగా ప్యాకేజీలో నిధులు మంజూరు కాగా పనులు దక్కించుకున్న గుత్తేదారు మరో పనిపై దృష్టి సారించడం వల్ల రోడ్డు నిర్మాణం పనుల్లో జాప్యం వచ్చిందని పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి సూర్యప్రతినిధికి తెలిపారు. మరో నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని గ్రామస్తులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**తడక రాజశేఖర్**

రోడ్డు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపించాలని గ్రామానికి చెందిన తడక రాజశేఖర్ అనే గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు అంతరాయం కలుగుతుందని, ప్రైవేటు వాహనాన్ని ఆశ్రయించిన పెద్ద మొత్తంలో డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. ఇకనైనా మంత్రి సీతక్క దృష్టి సారించి రోడ్డు నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని వేడుకున్నారు.

**ఆగే కరుణాకర్**

సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం కోసం ఎదురు చూశామని తీర రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి కాంట్రాక్టర్ మధ్యలో ను వదిలి వేయడంతో తాము తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామానికి చెందిన ఆగే కరుణాకర్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తమ రోడ్డుపై దృష్టి సారించాలని వేడుకున్నారు.

# రాంపురంలో సైకో హల్చల్

### ఎదురుపడిన వారిపై దాడికి యత్నం
### సైకోను బంధించి పోలీసులకు అప్పజెప్పిన స్థానికులు

గీసుగొండ జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలో సైకోలు హల్చల్ చేస్తున్నారు.గ్రామాల్లో సైకోల వీరంగం రోజుకు పెరిగిపోతుంది.గత కొన్ని నెలల క్రితం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేయడానికి వచ్చిన ఓ వ్యక్తి గీసుగొండకు వచ్చాడు.గ్రామంలో నేరుగా ఓ ఇంట్లోకి వెళ్లి పడుకున్నాడు. గమనించిన ఇంటి వారు ఆందోళన చెంది అతని బయటికి పంపించే ప్రయత్నం చేయగా వారిపై దాడికి దిగాడు. కొద్దిరోజుల క్రితం మరో వ్యక్తి రాంపురం గ్రామానికి వచ్చి హిందీలో మాట్లాడుతూ కర్ర,ఇతర ఆయుధాలతో దాడి చేసే ప్రయత్నం చేయగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతని బంధించి పోలీసులు తీసుకెళ్లారు. తాజాగా ఆదివారం మరో వ్యక్తి అర్థనగ్నంగా గ్రామంలోకి వచ్చి ఎదురుపడిన వారిని దుర్భషలాడుతూ దాడికి దిగాడు.స్థానికులు సైకోను పట్టుకొని పోలీసులకు పట్టించారు.ఇతర గ్రామాల్లోని సైకోలు మత్తు పదార్థాలకు అలవాటు పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలు మద్యం,గుట్కాకు,ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి ఇలా సైకులుగా మారుతున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారు.ఇటువంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి గ్రామస్తులు కోరుతున్నారు.పోలీసులు టెక్స్ టైల్ పార్కులో పనిచేసే వలస కూలీల వివరాలు సేకరిస్తే నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...

## టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్...



టేకుమట్ల జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 9 సోమవారం నుండి 14వ తేదీ వరకు వివిధ కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్ జరుగుతుందని, అట్టి కార్యక్రమంలో కొట్టుకున్న కేసులు, చిన్న చిన్న దొంగతనాలు, భార్యాభర్తల గొడవల వల్ల అయిన కేసులు, రోడ్ యాక్సిడెంట్ కేసులు, పలు రకాల చీటింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఓపెన్ డ్రింకింగ్, పెట్టి కేసులు, గేమింగ్ ఆక్టి కేసులు , భూమికి సంబంధించిన కేసులు ఉన్నట్లయితే వాటిని ఈ లోకాదాలతో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు అటెండ్ అయ్యి కాంప్రమైజ్ చేసుకోగలరని, పైన కట్టుకుని మీపై ఉన్నటువంటి కేసును తొలగించుకోవాలని, కోర్టుకు వచ్చేటప్పుడు మీ వెంట ఆధార్ కార్డు, పాస్ ఫోటో, పైన కు సరిపడా డబ్బులు తీసుకొని రాగలరని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఇందుకోసం మా కోర్ట్ కానిస్టేబుల్ చంద్రకళ సెల్ నెంబర్ 9502925631, ఎస్ఐ సుధాకర్ సెల్ నంబర్ 8712658125, పోలీస్ స్టేషన్ టేకుమట్ల 8712658146 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించి పూర్తి సమాచారం పొందగలరని ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

## మాగంటి గోపినాథ్ మరణం

## బి ఆర్ యస్ పార్టీకి తీరని లోటు

## -పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

## పసునూరి నవీన్ కుమార్



పాలకుర్తి జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య)బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వారి మరణానికి చింతిస్తూ తమ సంతాపాన్ని ప్రకటించారు.మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని,ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా, ప్రజానేతగా, కేసిఆర్ నాయకత్వంలో ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా పార్టీకి వినమ్రుడి గా ఉంటూ ప్రజా క్షేత్రంలో తనకై గుర్తింపు సంపాదించుకున్న గొప్ప నాయకుడు అంటూ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు...తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు,మిత్రులకు, అభిమానులకు,నవీన్ తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు..

# సుల్తాన్పూర్ లో రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే








## సుల్తాన్పూర్ లో రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొత్తపల్లిగోరి(రేగొండ),జూన్ 08,మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఆదివారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. సుల్తాన్పూర్ గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

### ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల వారి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుల్తాన్పూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



చిట్యాల, జూన్ 8 మేజర్ న్యూస్: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 2003-04 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 21 సం. తర్వాత కలుసుకొని ఆప్యాయతలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటరమణ, ప్రకాష్, వెంకటమల్లయ్యలను విద్యార్థులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు ఉపాధ్యా యులు వెంకటమల్లయ్య మాట్లాడుతూ మన సంస్కృ తిని మన సంప్రదాయాలు కాపాడు కోవాలంటూ ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగపూరి వెంకటేష్ గౌడ్, ఏలేటి రాజు, తూడిచర్ల రాజేందర్, పెరుమాండ్ల రాజు, శ్రీపతి అరుణ, కవిత, చందర్, కొక్కుల రాజు, కట్కూరి రాజు, చిక్కుల నరేష్, కొర్రి సాంబశివుడు, దాశారపు నరేష్, కుమార్, శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు కార్మికుల హక్కులను రక్షించే అమూల్యమైన పత్రం

**క్రీడాకారులకు దుస్తులను అందజేస్తున్న శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఈడీ వంగాల ప్రవీణ్ రెడ్డి.**

**గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తేవడమే లక్ష్యం. వంగాల ప్రవీణ్ రెడ్డి.**



నర్సింహులపేట,జూన్08 సూర్య మేజర్ న్యూస్ .గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తేవడమే లక్ష్యమని శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఈడీ వంగాల ప్రవీణ్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాలు ఘనంగా ముగిసాయి.క్రీడాకారులకు దుస్తులను,క్రీడా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి క్రీడాకారులను వెలికి తీసి జాతీయ,అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న వీరారెడ్డిని ఆయనతో పలువురు అభినందించారు.క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి కృష్ణమూర్తి,ఇమ్మడి రవికుమార్,నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్,నెలకుర్తి అశోక్ రెడ్డి,రావుల శ్రీనివాస్,ఇమామ్ పాషా,విజయ్ రావు,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరుల కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు జూన్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్స్ లో మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి సునీత ల ఏకైక కూతురు ప్రత్యూష -అనిల్ ల వివాహానికి ఏ ఐ సిసి మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తో కలిసి నూతన వధూవరులు ఆశీర్వదించినారు. ఈ వివాహ వేడుకలలో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కిసాన్ సెల్ రేవూరి జయపాల్ రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల సమన్వయ కమిటీ ముద్దం సాంబయ్య, మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, అల్వాల రవీందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, మాచర్ల రవితేజ ,దుర్గాప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు

## చల్లా కానుకలు అందచేసిన కార్పొరేటర్




గీసుగొండ జూన్ 08 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ కి చెందిన పలు వివాహ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి చల్లా కానుకలు అందచేశారు







**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేటకు చెందిన 100 మంది కార్మికులకు లేబర్**

**కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, జూన్ 7, మేజర్ న్యూస్ సూర్య, లేబర్ కార్డు కార్మికుల హక్కులను రక్షించే అమూల్యమైన పత్రం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారంహనుమకొండ బాలసముద్రంలోని ప్రజా భవన్ లో కాజీపేటకు చెందిన 100 మంది కార్మికులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణు రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై లేబర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ లేబర్ కార్డు కార్మికుల హక్కులను రక్షించే అమూల్యమైన పత్రం అని పేర్కొన్నారు. ఈ కార్డుతో ప్రభుత్వం నుండి అందించే వైద్య సేవలు, పింఛన్‌లు, భవిష్యత్ నిధులు, పిల్లల విద్యా సహాయాలు, బీమా ప్రయోజనాలు వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో కూడా లేబర్ కార్డు ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి లేబర్ కార్డు అందే వరకు మా పరిపాలన కొనసాగుతుందని, కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు బండి రాజేందర్, కసబోయిన జనార్ధన్, క్రాంతి భరత్,కొండ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ ఎమ్మెల్యే

మరిపెడ,జూన్ 08,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి వరించింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో జన్మించిన ఆయన 2006 లో రాజకీయ అరంగేట్రం చేశారు. తెలుగుదేశం పార్టీ అనుబంధం వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 2006లో పనిచేసి ఆ తర్వాత 2014 శాసనసభ ఎన్నికల్లో లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 2018లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలుపొందినారు.ఎమ్మెల్యే ఎన్నికైన ఆయన నేడు ప్రకటించిన మంత్రి వర్గ విస్తరణలో డిప్యూటీ స్పీకర్ గా పదవి చేపట్టనున్నారు.



## మచ్చలేని నాయకుడు వివేక్ వెంకటస్వామి



**మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవి భూమయ్య**

మల్హర్, జూన్ 08 మేజర్ న్యూస్ సూర్య :మచ్చ లేని నాయకుడు, పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే నాయకుడు వివేక్ వెంకటస్వామి అని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా. దేవి భూమయ్యఅన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో మల్హర్ కాంగ్రెస్ శ్రేణులు, కాకా ఫ్యామిలీ అభిమానులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు చౌరస్తాలో టపాకలు కాల్చి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మంత్రివర్గంలో గడ్డం వివేక్ వెంకటస్వామికి చోటు కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివేక్ వెంకటస్వామి అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి డా. దేవి భూమయ్య, వేల్పుల వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి కలీముద్దీన్, కాంగ్రెస్ యువ నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్, నవీన్, వేల్పుల శంకర్, వివేక్ అభిమానులు పాల్గొన్నారు.

# “భూమి పేదలదే కార్మికుడే రాజు” అనే నినాదాలను ప్రాక్టికల్ గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్





### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని 95 వ జయంతి సందర్భంగా భగవాన్ దాస్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

హనుమకొండ, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య,బి.ఆర్. భగవాన్ దాస్ జయంతి సందర్భంగా హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద ఉన్న బి.ఆర్ భగవాన్ దాస్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప కమ్యూనిస్టు నాయకుడు, ట్రేడ్ యూనియన్ ఉద్యమ కారుడు బి.ఆర్. భగవాన్ దాస్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. భగవాన్ దాస్ స్వతహాగా ప్రజల సమస్యల పట్ల గాఢమైన చైతన్యం కలిగిన నాయకులని అన్నారు. భగవాన్ దాస్ ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో తలమానికంగా నిలిచారని ,కార్మికుల కనీస వేతనాలు, భద్రతా నిబంధనలు, సేవా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక కార్మికుల జీవన ప్రమాణాలను మార్చాయని తెలిపారు. ఆయన ఉద్యమాల్లో ప్రజల సమస్యల పట్ల స్పష్టత ఉండేదని. కమ్యూనిజం యొక్క నిజమైన అర్థాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిరంతర కృషి చేశారుని తెలిపారు. “భూమి పేదలదే”, “కార్మికుడే రాజు” అనే నినాదాలను ప్రాక్టికల్ గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్ అని అన్నారు. కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, యువజన నాయకులు తోట పవన్ , భగవాన్ దాస్ గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు





వర్ధన్నపేట, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య,వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ మల్లెపాక హరీష్ సోదరిమణి మల్లెపాక స్వప్న – నరేష్ ల వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ రాష్ట్ర ప్రధమ మహాసభలను విజయవంతం చేయండి.



తొర్రూర్ జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ లో ఆదివారం జరిగిన టియుసిఐ ఏరియా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది వివిధ రంగాల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న టి యు సి ఐ తన మహాసభలు జరుపుకునే క్రమంలో భాగంగా నిజామాబాదులో రాష్ట్ర మహాసభలు జరుపుకుంటుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నూతన లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని ఫలితంగా కోట్లాదిమంది కార్మికులకు సర్వహక్కులు కోల్పోయి కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల ప్రభావంతో చాలీచాలని జీతాలతో జీవిస్తున్న అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 73 కనీస వేతనాలు జీవులను విడుదల చేయకుండా యజమానులకు అనుకూలంగా ఉంటున్నారని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించి గెజిట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 21,22 తేదీల్లో జరిగే టి యు సి ఐ రాష్ట్ర మహాసభలకు 30 జిల్లాల ప్రతినిధులు హాజరు కానున్నారని రవి తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో టియుసిఐ తొర్రూర్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం పుల్లయ్య ఎండి షరీఫ్ తో పాటు ఏరియా కమిటీ నాయకులు పాడియా బీకు, అర్వపల్లి వెంకన్న గుండాల సోమ నరసయ్య, వడ్లకొండ లక్ష్మయ్య, మాచర్ల మురళి తదితరులు. పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో అట్టహాసంగా బడిబాట కార్యక్రమం



ఏనుమాముల, జూన్ 08, మేజర్ న్యూస్ సూర్య,గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం గ్రామ ప్రజలతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉచిత విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యను అందించే బాధ్యత తమదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది నేడు ప్రభుత్వ ఉన్నత అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడుప మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ, సుధ, శోభారాణి స్థానిక నాయకులు ఆర్మూర్ కుమార్, పోడిశెట్టి అశోక చారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ యాకుబి, రిసోర్స్ పర్సన్ సుజాత, ఎస్కే శైజాది, ఆకుల వనజ, అన్నపూర్ణ, ఎలెంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య



ఆత్మకూర్ జూన్ 08, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రహదారి సమీపంలో గల వేప చెట్టుకు గుర్తు తెలియని వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుడేప్పాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామ సమీపంలో గల వేప చెట్టుకు 70 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలిపారని సిఐ తెలిపారు. మృతుని శరీరంపై నీలిరంగు తెల్ల గీతల షర్టు, ఆకుపచ్చ రంగు గల గీతల లుంగీ ఉంది. పసుపు రంగు నైలాన్ తాడుతో ఉరివేసుకున్నాడని తెలిపారు. మృతిని ఎడమ కన్ను బొమ్మ దగ్గర పులిపిరి ఉంది. వృద్ధుని మృతి పై కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతిని గుర్తుపట్టిన బంధువులు ఎవరైనా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు రావాలన్నారు .సమాచారం కొరకు సెల్ నంబర్స్ 8712685225,8712685252 లకు కాల్ చేయమని సిఐ తెలిపారు.

# శ్రీ ఔషధీశ్వర మానస దేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గుడి బడి కార్యక్రమం



కాజీపేట జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కేతనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఔషధీశ్వర మానసా దేవి సహిత నవ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గుడిబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష అభిషేకాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం పాసకులు గంట పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఆలయంలో పుల్లూరి నాగరాజు ఆధ్వర్యంలో గుడి బడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, వీరు ప్రతి ఆదివారం ఒక వారం గుడికి ఒక వారం బడికి వెళ్లి పరిసరాలను పరిశీలించి శుభ్రం చేస్తూ ఉంటారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు కూడా మీ గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో, పాఠశాలల్లో కనీసం నెలకు ఒక రోజైనా సేవా కార్యక్రమాలు చేయాలని, హైందవ ధర్మ పరిరక్షణకు సహకరించవలసిందిగా వారు ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. కేతనపల్లి గ్రామంలో నవనాగ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో రానున్న రోజుల్లో త్వరలోనే పంచముఖ ఆంజనేయ స్వామి మరియు నవగ్రహా విగ్రహాలను ప్రతిష్టించాలని సంకల్పించడం జరిగింది. ఈ మహత్తర కార్యానికి భక్తులు ధన రూపే కానీ ద్రవ్య రూపే కానీ సహకరించవలసిందిగా ఆలయ చైర్మన్ గంట పవన్ కుమార్ శర్మ కోరారు.ఆత్మకూరు జూన్ 05, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ తన పాలనలో కుల మతాల వేదం చూపకుండా మనుషులంతా ఒక్కటే అనే విధంగా మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందింపజేసారన్నారు.భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా,అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని,ఆయన కేవలం యుద్ధతంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు.శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించారని శివాజీ శూరత్వాన్ని, పరిపాలన దక్షతను అభివర్ణించారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని,సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించారన్నారు. పరకాల నియోజకవర్గంలో ఆరె సంక్షేమ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నాగూర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కౌడగాని ప్రసాద్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవ్నూరి జయపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ జెడ్పిటిసి అంబటి రాజస్వామి, చుట్టు గ్రామాల ఆరే కుల సంఘాల నాయకులు మొదలగు తదితరులు పాల్గొన్నారు

# హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన తేజోమయి మానుకుల సంక్షేమ సంఘం



కాజీపేట జూన్ 8 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని బాపూజీ నగర్ లో గల పోచమ్మ గుడి ఆవరణలో హనుమకొండ బార్ అసోసియేషన్స్ (కోర్ట్, అదాలంద్) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కాజీపేట ప్రాంతానికి చెందిన కొత్త రవి (మాల) ను తేజుమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మర్యాల కృష్ణ, బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మర్యాల కృష్ణ మాట్లాడుతూ కాజీపేట ప్రాంతానికి చెందిన లాయర్ కొత్త రవి హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషకరం అని, ఎస్ఎస్సి ఎస్టి బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సేవలందిస్తుంటాడని, నిరు పేదల కోర్టు సంబంధించిన సమస్యల ను తీర్చడం, పేదలకు ఉచితంగా కేసులు వాదించి సమస్యను పరిష్కరించడం ఇలాంటివి చేస్తూ డాక్టర్ బాబా బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ న్యాయపరమైన సేవలందిస్తున్న అడ్వకేట్ కొత్త రవి ని తేజమయ్య మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్చ పూలమాలలు శాలువాలతో సన్మానించడం గర్వంగా ఉందని, పేద ప్రజల సమస్యలను సొంత ఖర్చుతో పరిష్కరించి, సహాయం చేసే గొప్ప మనిషికి ఇలా సన్మానం చేసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్, సిహెచ్ కొమ్మలు, కాందారి రాజమౌళి (అడ్వకేట్), మైలారం శంకర్, కాలేశ్వరపు వెంకటేష్, బండి రామచందర్, పరిదల శేఖర్ (బాచి), జానపట్ల యాదగిరి, గుడిపాటి (బొట్టు) రాజు, కాలమాల మహేందర్, బారాబరి ఉప్పల్, మరియాల ప్రవీణ్, పర్లపల్లి రాకేష్, వర్షా, సురేష్, బండారి రాజేందర్, కాలమాలజగన్, బొబ్బిలి రాజేందర్,చలమల్ల రాజ్‌కుమార్, సిరిల్ పాల్గొన్నారు.

# బివిపి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి.





హసన్‌పర్తి, జూన్ 8, మేజర్ న్యూస్ (సూర్య).సామాజిక స్పృహ గల మేధావుల కలయికతో ఏర్పడిన భారత్ వికాస్ పరిషత్ ఆశయాలు ముందుకు తీసుకుపోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బివిపి దక్షిణ ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి డి. పురుషోత్తం శాస్త్రి అన్నారు. బీవీపీ తెలంగాణ రాష్ట్ర వర్క్ షాప్ ఆదివారం హనంకొండలోని వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం శాస్త్రి మాట్లాడుతూ, బీవీపీ ఆశయాలు లక్ష్యాలను వివరించారు. బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం, బివిపి ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా సభను ప్రారంభించారు. బివిపి దక్షిణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి ఈడి. నాగరాజు ఆర్ఎస్ఎస్ ప్రాంతా సహకార్యవాహ మల్లికార్జున పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంత పరిధిలోని 25 శాఖల నుండి 100 మంది ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర రీజినల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, వివి నాగేందర్, మాధవిలత, ఫణి కుమార్ తదితరులు బివిపి సభ్యుల బాధ్యతలు విధులు సంపర్క్, సేవ, సమర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఓరుగల్లు శాఖ కార్యదర్శి శివరామకృష్ణ, కే సత్యనారాయణ, ఫైనాన్స్ కార్యదర్శి మాధవి బి వెంకటరెడ్డి, చంచలగర్వాల్, వివేకానంద ప్రసాద్, రత్న మంజుల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీవీపీ ఓరుగల్లు శాఖ గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలతో రూపొందించిన కీ అచీవ్మెంట్స్ అని ఆల్బమ్ ఆవిష్కరించారు.

## మంగళవారము అమరజీవి కా " గంగసాని రఘు పాల్ సంస్కరణ సభను జయప్రదం చేయండి.



### కామ్రేడ్ రఘుపాల్ సంస్కరణ సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ

### జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి.

జనగామ టౌన్. జూన్ 08(సూర్య):-జనగామ పట్టణంలోని జూన్ 10న సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు అమరజీవి గంగసాని రఘుపాల్ సంస్కరణ సభ కామాక్షి ఫంక్షన్ హాల్లో జరుగు సభను జయప్రదం చేయండి. అని జనగామ పట్టణంలోని మంగళవారం ఏసి రెడ్డి నగర్ గిన్నిగడ్డ ధర్మకంచ సంజయ్ నగర్ ప్రాంతాల్లో కడపత్ర ఆవిష్కరణ చేశారు అనంతరం జరిగిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు జనగామ ప్రాంత ఉద్యమ నాయకుడు అమరజీవి రఘుపాల్ గారి సంస్కరణ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలిపించారు. తెలంగాణ ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా నైజాం రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటాల్లో ప్రస్తుత రఘునాథ్ పల్లి మండలం గబ్బెట గ్రామానికి చెందిన గంగసాని గబ్బెట గోపాల్ రెడ్డి గంగసాని తిరుమల్ రెడ్డి సాయుధ పోరాటంలో ప్రాముఖ్యత పోషించినారు భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన నాయకులు తిరుమల్ రెడ్డి గోపాల్ రెడ్డి 19 57 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జనగామ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి జనగామ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు గోపాల్ రెడ్డి జైలు రహస్య జీవిత కాలంలో జన్మించిన రఘుపాల్ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కామ్రేడ్ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య లీలమ్మల పెంపకంలో విజయవాడలో 10 సంవత్సరాలు ఉన్నారు ఉన్నత విద్యను అవశించిన రఘుపాలు వెటర్ని డాక్టర్గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ప్రజల కోసం ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి ప్రజా జీవితమే ప్రాణంగా ప్రేమించి కమ్యూనిస్టు పార్టీ వారసత్వాన్ని నిలబెట్టారు అని కొనియాడారు తీడితో ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలను నిర్మించడమే అమరజీవి రఘుపాల్ ఆశయాలకు కొనసాగింపు కోసం ఈ సంవత్సర సభ జరుగుతా ఉంది కాబట్టి జనగామ పట్టణ ప్రజలు జిల్లా ప్రజలు మంగళవారం ఉదయం 10 గంటలకు నెహ్రూ పార్క్ దగ్గర కామాక్షి ఫంక్షన్ హాల్లో జరుగు సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు..ఈ సభకు ముఖ్య అతిథులుగా జూలకంటి రంగారెడ్డి ఎక్స్ ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు సూది కృష్ణారెడ్డి సీనియర్ సిపిఎం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు అని అన్నారు.. ఈ సభలో అనేక విషయాలు మాట్లాడుతారు కావున సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ కళ్యాణం లింగం పల్లెర్ల లలిత బొట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ శాఖ కార్యదర్శిలు గుండె మల్లేష్ బూడిద అంజమ్మ ఎండి గౌసియా నాజియా అబ్రహం లింకన్ అసలు అది పోశయ్య బాలమణి లక్ష్మి రేణుక తిమోతి సుధాకర్ రమాదేవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## మాగంటి గోపినాథ్ మరణం పార్టీకి తీరని లోటు.

### -బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 08.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు.వారి మరణానికి చింతిస్తూ తమ సంతాపాన్ని ప్రకటించారు.మాగంటి మరణం పార్టీకి తీరని లోటని,ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా, ప్రజానేతగా, కేసిఆర్ నాయకత్వంలో ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా పార్టీకి వినమ్రుడి గా ఉంటూ ప్రజా క్షేత్రంలో తనకై గుర్తింపు సంపాదించుకున్న గొప్ప నాయకుడు అంటూ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు...తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు,మిత్రులకు, అభిమానులకు,తాత గణేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై దంపతులు



నెల్లికుదురుజూన్ 8 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మదనతుర్తి గ్రామంలో గత మూడు రోజులుగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవమైన మార్కండేయ స్వామిపూజలలో భాగంగాఆదివారం మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన అనంతరంఎస్సై సిహెచ్ రమేష్ బాబు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్సై దంపతులకు శాలువా కప్పిసత్కరించారు.ఈ కార్యక్రమంలో కోప్పు శ్రీనివాస్,కొప్పు జనార్ధన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### బైక్ అదుపుతప్పిన ఘటనలో వాహనాదారుడికి గాయాలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 8.మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో రహదారిపై వాహనదారుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ అదుపుతప్పి ప్రమాదాన్ని గురైనట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం టు వీలర్ నడుపుతున్న తుంగర నాగేందర్ మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన వాహనదారుడికి బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించినట్లు పోలీసులు తెలిపారు.